
# సాగునీటి ప్రాజెక్టుల వ్యయంపై విచారణ జరపాలి

నాంపల్లి: సాగునీటి ప్రాజెక్టుల కోసం చేసిన వృథా ఖర్చులపై సమగ్ర విచారణ చేపట్టాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ (సుపరిపాలన వేదిక) డిమాండ్ చేసింది. మంగళవారం లక్డీకాపూల్‌లోని సుపరిపాలన వేదిక కార్యాలయంలో కార్యదర్శి పద్మనాభరెడ్డి, రావు చెలికానితో కలిసి సుపరిపాలన వేదిక అధ్యక్షులు, హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ రెడ్డెప్పరెడ్డి ప్రసంగించారు. గోదావరి నదీ జలాల వినియోగం కోసం సర్వే చేయడానికి వ్యాప్‌కోస్ సంస్థకు పనులు అప్పగించడం జరిగిందన్నారు. వ్యాప్‌కోస్ సంస్థ సర్వే పనులు పూర్తి చేసి 2007 ఏప్రిల్ నెలలో నివేదికను ప్రభుత్వానికి అందజేసిందన్నారు. సర్వే ప్రకారం 160 టీఎంసీల నీరును తమ్మిడి హట్టి వద్ద నుంచి తీసుకోవచ్చని, దీనికి అయ్యే ఖర్చు రూ.17,875 కోట్లుగా నివేదికలో పేర్కొన్నారని చెప్పారు. ఫలితంగా జీఓ 124 ద్వారా ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుకు పాలనా అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ ప్రాజెక్టుపై తట్టెడు మట్టి తీయకుండానే ఖర్చును రూ.38,500 కోట్లకు పెంచారని అన్నారు. అన్ని విషయాలు పరిశీలించడానికి ప్రభుత్వం ఇద్దరు ఇ.ఎన్.సిలు, ముగ్గురు సలహాదారులతో ఒక ఎక్స్‌పర్ట్ కమిటీని వేశారని, ఈ ఎక్స్‌పర్ట్ కమిటీ అన్ని విషయాలు లోతుగా అధ్యయనం చేసి ప్రాజెక్టు అన్ని విధాలుగా అనుకూలంగా ఉందని సూచన చేసిందని తెలియజేశారు. దీని ఆధారంగా ప్రభుత్వ ప్రాజెక్టుకు రూ.38,500 కోట్లతో పనులు చేపట్టేందుకు అనుమతి ఇచ్చారని గుర్తు చేశారు. ఇందుకు అనుగుణంగానే ప్రాజెక్టు డి.పి.ఆర్(సమగ్ర నివేదిక) తయారు చేయడం జరిగిందన్నారు. ఈ ప్రాజెక్టు ఖర్చు ఇంకా పెంచుతూ రూ.40,300 కోట్లుగా నిర్ణయించినట్లు వివరించారు. అలాగే తమ్మిడి హట్టి వద్ద నీటి లభ్యతను 273 టిఎంసీ, ఎగువ రాష్ట్రాల వారు వాడుకోగా మిగులు జలాలు 236 టీఎంసీలు, ప్రాణహిత ప్రాజెక్టుకు కావాల్సిన నీరు 160 టిఎంసిలుగా సమగ్ర పరిశీలన జరిపి 2008లో ఇంజినీర్లు, సలహాదారులు, ఉన్నతాధికారులు ప్రభుత్వానికి నివేదికను అందించారని తెలిపారు. అంచనాల ప్రకారం 2014-2015 ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభమై 2018-2019 నాటికి ప్రాజెక్టు పూర్తి కావాల్సి ఉందన్నారు. ఇప్పటి వరకు ఈ ప్రాజెక్టుపై ప్రభుత్వ లెక్కల ప్రకారం రూ.12, 233 కోట్లు ఖర్చు చేశారన్నారు. ప్రజాధనం దుర్వినియోగం జరిగాక సుమారు ఏడు సంవత్సరాల తరువాత ఈ ఏడాది ఫిబ్రవరి 16న రాష్ట్ర ఇంజినీర్లు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, సలహాదారులు కలిసి ప్రభుత్వానికి మరో నివేదికను అందజేసినట్లు తెలియజేశారు. తమ్మిడి హట్టి వద్ద నీటి లభ్యత 165 టీఎంసీలు, ఎఫ్ఆర్ఎల్‌తో వాడుకలోనికి వచ్చే నీరు 120 టీఎంసీలు, ఎఫ్ఆర్ఎల్‌తో నీటి లభ్యత 44 టీఎంసీలుగా నిర్ధారించారని అన్నారు. ఒకసారి నీరు ఉందని, మరొక సారి నీటి లభ్యత లేదంటూ నివేదికలు అందజేయడం, ప్రాజెక్టు పనుల ఖర్చు కోసం నిధుల దుర్వినియోగం జరిగిపోయిందన్నారు. తమ్మిడి హట్టి ప్రాజెక్టుపై రూ.1937 కోట్లు కాంట్రాక్టర్లకు మొబిలైజేషన్ అడ్వాన్స్ కూడా ఇచ్చారన్నారు. అందులో నుంచి ఇంకా కాంట్రాక్టర్లపై రూ.524 కోట్లు మొండి బకాయిగా మిగిలిపోయిందన్నారు. ఇంజినీర్లు, ఉన్నతాధికారులు, సలహాదారులు ఇచ్చిన తప్పుడు నివేదికలతో ఇందిరా సాగర్, రాజీవ్‌సాగర్, దుమ్ముగూడెం ప్రాజెక్టు పనులు మొదలుపెట్టి కోట్లు ఖర్చు చేసి మధ్యలోనే ఆపేశారని అన్నారు. ఇంజినీర్లు, సలహాదారులు, ఉన్నతాధికారులు బాధ్యతారాహితంగా ప్రవర్తించడంతో ఈ ప్రాజెక్టులపై రూ.14,483 కోట్లు వృథా ఖర్చు జరిగిందన్నారు.



విలేకరుల సమావేశంలో రెడ్డప్పరెడ్డి, పద్మనాభరెడ్డి

# FGG demands probe into scrapping of three projects

Our Bureau

- A whopping ₹14,483 cr wasted
- Not a single acre of ayacut got water



**Hyderabad:** Alleging that the engineers, advisors and senior bureaucrats were responsible for cancellation of three irrigation projects, Rajiv Sagar, Indira Sagar and Dummugudem project which resulted in wastage of Rs 14,483 crore, Forum for Good Governance on Tuesday demanded that the government order an inquiry by a retired judge or through an expert team

Addressing a press conference here on Tuesday, Forum for Good Governance President Justice Reddappa Reddy and secretary Padmanabha Reddy alleged that though Rs 14,483 crores of public money was spent on these irrigation projects water could not be provided to even a single acre of ayacut.

The FGG president said that in case of Pranahita-Chevella project the works were entrusted to WAPCOS in undivided Andhra Pradesh and a detailed survey was conducted. The WAPCOS had submitted its report in 2007 and estimated that the project would cost about Rs 17,875 crore. Before the work could commence, the cost of the project was revised and increased to Rs 38,500 crore.

After bifurcation Telangana government constituted an expert committee with six members consisting of engineer-in-chief, two chief engineers and three divisional engineers and advisors to study the technical feasibility and economic viability and make suitable recommendations to the government. The expert's team prepared DPR with a project cost of Rs 40,300 crore said Reddappa Reddy.

Padmanabha Reddy said that the experts committee suggested that there would be 160 TMCs of water available at Tummidihatti but after redesigning the project, the officials now say that water may not be available at the same place. "The expert team members have now become seniors in the government and now how can the officials change their stand," asked Reddy. He said that three projects including Indira Sagar, Rajiv Sagar and Dummugudem were shelved after more than half of the works were completed.

He further alleged that the officials gave Rs 3,600 crore to the contractors in the form of mobilisation advance. "In some cases, the works were not even started," he alleged. "It is very clear that some officials in the secretariat gave the mobilisation advance to the political leaders and contractors. They were dancing to the tunes of their political bosses," said Padmanabha Reddy.

The FGG members demanded the government to make the officials accountable for their works and order inquiry with a retired judge or with an expert committee. Reddy said that the FGG would take support of judiciary and also civil society by taking up social audit.

# 'ప్రాజెక్టుల వృథా ఖర్చుపై విచారణ జరిపించాలి'

హైదరాబాద్, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాల కోసం జరిగిన వృథా ఖర్చులపై విశ్రాంత న్యాయమూర్తి, నిపుణులతో సమగ్ర విచారణ జరిపించాలని సుపరిపాలన వేదిక ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. బాధ్యులైన ఇంజినీర్లు, సలహాదారులు, ఉన్నతాధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరింది. మంగళవారమిక్కడ వేదిక ఉపాధ్యక్షుడు రావు చెలికాని, కార్యదర్శి ఎం.పద్మనాభరెడ్డిలతో కలిసి అధ్యక్షుడు జస్టిస్ రెడ్డప్పరెడ్డి విలేకర్లతో మాట్లాడారు. పదేళ్ల క్రితం మొదలుపెట్టిన ప్రాణహిత-చేవెళ్ల, ఇందిరాసాగర్, రాజీవ్‌సాగర్, దుమ్ముగూడెం నిర్మాణాలకు రూ.14,800 కోట్లు ఖర్చు చేశారని.. అయినా ఒక్క ఎకరానికీ సాగునీరు అందలేదని చెప్పారు. తాజాగా ఇందిరాసాగర్, రాజీవ్‌సాగర్, దుమ్ముగూడెం ప్రాజెక్టులు అవసరం లేదనడం; ప్రాణహిత -చేవెళ్లలో మార్పులు చేయాలనడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. అధికారుల తప్పిదాల వల్ల రూ.15వేల కోట్ల నష్టం వాటిల్లుతోందన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను శిక్షించాలని పద్మనాభరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.

# NGO SEES WASTEFUL SPENDING

DC CORRESPONDENT
HYDERABAD, DEC. 6

A civil society organisaton has alleged administrative inefficiency and wastage of public money by bureaucrats and engineers associated with Pranahita-Chevella, Indirasagar, Rajivsagar and Dummugudem tail pond.

In 2008, the then government took up these projects based on reports by engineering department, consultants WAPCOS and ₹15,000 crore, according to M. Padmanabha Reddy, retired IFS officer and secretary, Forum for Good Governance. The present engineering wing and the same consultancy declared that these projects were of not much use, resulting in the government scrapping them, he said.

"While the engineering chief report of 2008 stated that quantity of water proposed for Pranahita was 160 tmc ft, the second report by the officials pointed out that divertible water at 148 ft full reservoir level was just 44 tmc ft. Why this big variation," he asked.

Mobilisation advances to the tune of ₹3,644 were paid to contractors. Out of this 909 crores are yet to be recovered, Mr Reddy said.